Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 214 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 3 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# రాజధాని రైతులకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు నాయుడు




**అమరావతి, (రాజధాని వార్తలు):** పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం తర్వాత రాజధాని ప్రాంతంలో రైతులు నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉద్దండరాయుని పాలెం వద్ద అమరావతి రైతులు, మహిళల సభలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందటం ప్రజాస్వామ్య గొప్పదనాన్ని... ప్రజా సంకల్పాన్ని చాటి చెప్పిన రోజు ఇది. దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజుగా ఇది నిలిచిపోతుంది. అమరావతి చరిత్ర శాశ్వతం.. అందులో రైతులు చేసిన త్యాగం శాశ్వతం. అనేక కుట్రలను ఎదుర్కొని రాజధానిని దక్కించుకున్నాం. ప్రజా రాజధానిని సాధించుకున్నాం...ఇది ప్రజా విజయం. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రధానికి ధన్యవాదాలు. హోం మంత్రి అమిత్ షా సహా కేంద్రం, దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు ఈ బిల్లుకు సహకరించాయి. పవిత్రమైన మట్టి–నీటిని రాజధాని శంకుస్థాపన చేసిన రోజున ప్రధాని తెచ్చారు. పార్లమెంట్ వద్ద ఉన్న పవిత్ర మట్టిని...పవిత్ర యమునా నది జలాలతో పునీతమైన పుణ్యభూమి ఇది. దేశం మొత్తం అమరావతికి అండగా ఉంటుందని నాడే ప్రధాని మోదీ చెప్పారు. వివిధ ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించి.. నాడు శంకుస్థాపన చేశాం. ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి ఇవాళ అండగా నిలబడ్డాయి. అమరావతిని స్మశానం అన్నారు కానీ ఇవాళ పార్లమెంటులో అమరావతికి తిరుగులేని శాసనం చేసుకున్నాం. రాజధానితో మూడు ముక్కలాట ఆడారు... అడ్రస్ లేకుండా పోయారు. ఓ నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు రాజధానికి భూములిచ్చారు. అమరావతి రాజధాని ఆంధ్రుల ఆత్మగౌరవానికి చిహ్నం.

# రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు : మంత్రి లోకేశ్



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంటూ రాజ్యసభలో ప్రవే శపెట్టి బిల్లుకు సభ ఆమోదం తెలపడంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఢిల్లీ వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధానిగా అమరావ తిని సీఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని గుర్తు చేశారు. 2014లో అమరావతికి అందరూ మద్దతు తెలిపారని.. ఆనాడు జగన్ కూడా అమరావతికి మద్దతు పలికారని లోకేశ్ పేర్కొన్నారు. ఏపీ కోసం వేలాది మంది రైతులు తమ భూములు ఇచ్చారని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. రాజధాని మార్చబోమన్న జగన్ మాటలు నమ్మి.. 2019లో వైసీపీని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని, వైసీపీ అధినేత నిర్వాకంతో రైతులు వేదనకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంకెళ్లు వేశారని.. అక్రమ కేసులు పెట్టి వేధిం చారన్నారు. గర్భిణిని కడుపులో తన్నారని.. మహిళలను వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 1631 రోజుల పాటు అమరావతి రైతులు ఉద్యమం చేశారని.. రాజధాని ప్రాంతంలో ఐదేళ్లపాటు 144 సెక్షన్ కొనసాగిందన్నారు. రాజధానిపై వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని.. వైసీపీ మూడు రాజధానులను ఏపీ ప్రజలు తిరస్కరించారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. 2024లో అమరావతే ఏకైక రాజధాని అంటూ ప్రజలు తీర్పునిచ్చారని చెప్పుకొచ్చారు. ఈ సం దర్భంగా లోక్‌సభ, రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు లోకేశ్. అమరావతికి వైసీపీ మినహా దేశమంతా అండగా నిలిచిందన్నారు. అమరావతిలో రూ.50 వేల కోట్ల పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని తెలిపారు. రెండేళ్లలో ఫేజ్–1 పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని మంత్రి వివరించారు. కేంద్రం నుంచి ఇప్పటికే రూ.18 వేల కోట్ల సాయం అందిందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ఎమ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డేటా సెంటర్ ప్రాజెక్టులు, విద్య, ఐటీ, పరిశ్రమల కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చెప్పారు. మూడు ఆర్థిక ప్రాంతాలుగా, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.



ఉద్దండరాయునిపాలెంలో రైతులతో కలిసి సతీసమేతంగా అమరావతి సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి. అనంతరం రాజధానికి శంకుస్థాపన జరిగిన పవిత్ర స్థలాన్ని సందర్శించి పూజలు నిర్వహించి దీప హారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు దంపతులు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, నారాయణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎమ్మెల్యేలు, రైతులు.



పార్లమెంట్‌లో ఉప రాష్ట్రపతి సి.పి. రాధా కృష్ణన్‌ను కలిసిన విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు. అమరావతికి చట్టబద్ధత కల్పించడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు.



అమరావతికి పార్లమెంట్ చట్టం...తిరుగులేని శాసనం. బిల్లు ఆమోదంతో ప్రజా సంకల్పానికి గౌరవం. ఏపీ సచివాలయం ఉద్యోగస్తుల హర్షాతిరేకం - జి రామకృష్ణ, సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు

# కొత్త పర్యాటక ప్రాజెక్టులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్





**న్యూఢిల్లీ :** పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ హస్తిన టూర్ సక్సెస్..మంత్రి దుర్గేష్ ప్రతిపాదించిన కొత్త పర్యాటక ప్రాజెక్టులపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం వేళ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి దుర్గేష్. న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఆయన నివాసంలో కలిసిన మంత్రి కందుల దుర్గేష్. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో జరిగిన కీలక భేటీలో పెండింగ్ లో ఉన్న పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులపై చర్చించి త్వరితగతిన ఆమోదించాలని కోరిన మంత్రి దుర్గేష్. రాష్ట్రానికి రూ.915 కోట్ల విలువైన మరో 9 కొత్త పర్యాటక ప్రాజెక్టులు మంజూరు చేయాలని మంత్రి దుర్గేష్ ప్రతిపాదనలు. స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి పథకాల కింద ఐకానిక్ పర్యాటక కేంద్రాల అభివృద్ధి, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌ల బలోపేతానికి కృషి చేయాలని కోరిన మంత్రి దుర్గేష్. మధ్యాహ్నం మరికొంతమంది కేంద్ర మంత్రులతో భేటీ కానున్న మంత్రి కందుల దుర్గేష్. ఏపీ పర్యాటక రంగానికి అండగా నిలుస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్. రూ. 430 కోట్ల విలువైన కేంద్ర పర్యాటక ప్రాజెక్టుల పురోగతిని కేంద్ర మంత్రికి వివరించిన మంత్రి దుర్గేష్. మచిలీపట్నంలో వైబ్రెంట్ బీచ్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు స్వదేశ్ దర్శన్ 2.0 కింద రూ.120.04 కోట్ల నిధులకు విజ్ఞప్తి. ప్రసాద్ స్కీమ్ క్రింద రూ. 95.18 కోట్లతో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, రూ.213.72 కోట్లతో అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానాలకు నిధులు కోరిన మంత్రి దుర్గేష్. ప్రసాద్ స్కీమ్ క్రింద రూ.48.95 కోట్లతో ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని శ్రీ గృహ మల్లేశ్వర స్వామి ఆలయం,రూ.36 కోట్లతో కోరుకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, రూ.120 కోట్లతో వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానాలకి నిధులు కోరిన మంత్రి దుర్గేష్. రూ. 103.05 కోట్లతో లేపాక్షిలో పర్యాటక సౌకర్యాలు, సాంస్కృతిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కోరిన మంత్రి దుర్గేష్. రూ.99.87 కోట్లతో లంబసింగిలో పర్యాటక అనుభూతిని మెరుగు పరిచే అభివృద్ధి పనులు, ఏపీలోని ప్రధాన బౌద్ధ క్షేత్రాల వద్ద టెంట్ సిటీల అభివృద్ధికి రూ.77.32 కోట్ల నిధులకు విజ్ఞప్తి చేసిన మంత్రి దుర్గేష్. తిరుపతి, విశాఖపట్నంలను గ్లోబల్ టూరిజం డెస్టినేషన్లుగా మార్చాలని కేంద్రానికి విజ్ఞప్తి. అమరావతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ ఏర్పాటుకు మద్దతు కోరిన మంత్రి దుర్గేష్. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు 'సూర్యరాయ నిఘంటువు' పునర్ముద్రణపై కీలక చర్చ..ఇప్పటికే సూత్రప్రాయ అంగీకారం..కార్యరూపం తీసుకురావలని అభ్యర్థన. శీలా భిడే కమిటీ సిఫార్సు మేరకు అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్‌పీరియన్స్, ఇంటర్ ప్రిటేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (పర్యాటక భవన్) ఏర్పాటుకు రూ.100 కోట్ల ఆర్థిక సహాయాన్ని కోరిన మంత్రి దుర్గేష్. 6 సాంస్కృతిక ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల మంజూరుపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు మంత్రి దుర్గేష్ వినతి. రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తయిందని, త్వరగా ఆమోదించాలని కోరిన మంత్రి దుర్గేష్. తెలుగు భాషా వైభవానికి గుర్తింపుకు చర్యలు..తెలుగు నాటకరంగానికి పునర్జీవం పోసే దిశగా కేంద్రంతో మంత్రి దుర్గేష్ కీలక చర్చలు. ఏపీలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి దుర్గేష్..అవసరమైన వసతి సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం సిద్ధమని హామీ. విశాఖపట్నంలో లలిత కళా అకాడమీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థన. విజయవాడ ఘంటసాల సంగీత కళాశాలలో 'కళాక్షేత్ర' ఆడిటోరియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి. ఏపీలో సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేస్తే తెలుగు సాహిత్యాన్ని పరిరక్షణకు, కవుల వారసత్వాన్ని కొనసాగించేందుకు తోడ్పడుతుందని వివరణ. కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల బలోపేతం, రవాణా సౌకర్యాల మెరుగుదల, పర్యాటకుల అనుభూతిని పెంపొందించడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించిన మంత్రి దుర్గేష్. కొత్త పర్యాటకప్రాజెక్టులకు ఆమోదం ద్వారా ఏపీ సాంస్కృతికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్న మంత్రి దుర్గేష్. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ మేరకు ఏపీని పర్యాటక హబ్‌గా మార్చేందుకు మంత్రి దుర్గేష్ కసరత్తు.

# నన్ను సీఎంగారు పంపించారు...మీ యోగక్షేమాలు తెలుసుకోమన్నారు

## - రామన్నపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి - ఇంటింటికి వెళ్లి అవ్వా, తాతల యోగ క్షేమాలు అడిగిన వైనం - అరుణమ్మలాంటి మహిళా నాయకురాళ్లు రాజకీయాల్లోకి రావాలి - రామన్నపేటపై వరాల జల్లు






**గజపతినగరం, (రాజధాని వార్తలు):** "ఓ అవ్వా.. ఓ తాత ఎలా ఉన్నారు.. మీరు కులాసానా.. నన్ను మీ దగ్గరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపించారు.. మీకు పెన్షన్ ఇవ్వడంతో పాటు మీ యోగక్షేమాలు తెలుసుకోమన్నారు" అంటూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవ్వా, తాతలు, వికలాంగ బాలురను ప్రేమగా పలకరిస్తూ.. వారి కుటుంబ సభ్యులను ఆప్యాయతతో పిలుస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గజపతినగరం మండలంలోని రామన్నపేటలో బుధవారం ఉదయం మంత్రి పర్యటించారు. గ్రామస్తులు మేళతాళాలతో మంత్రికి ఎదురుగా వచ్చి తీసుకువెళ్లగా... మహిళలు హారతులు పట్టి భారీ ఎత్తున స్వాగతం పలికారు. సీసీ రహదారుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి స్వయంగా పెన్షన్లు అందించడంతో పాటు గ్రామంలో పలువురిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అవ్వాతాతల ఇళ్లతో పాటు వికలాంగ బాలుడి ఇంటికి వెళ్లి అతడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఓ అవ్వకు పెన్షన్ ఇవ్వడంతో పాటు ముఖ్యమంత్రి నన్నే మీ దగ్గరకు వెళ్లి పెన్షన్ ఇవ్వడంతో పాటు మీరు ఎలా ఉన్నారో ? తెలుసుకోమని పంపారు అనడంతో ఆ అవ్వ కళ్లల్లో ఎక్కడా లేని ఆనందం వెల్లివిరిసింది.

అవ్వా, తాతలకు, వికలాంగులకు స్వయంగా తానే పెన్షన్లు ఇవ్వడం.. వాళ్ల కళ్లల్లో ఆనందం చూడడం జీవితంలో మర్చిపోలేని క్షణం అని మంత్రి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ నన్ను గెలిపించాక తొలిసారి ఈ గ్రామానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రావడం ఆనందంగా ఉందన్నారు.

**అరుణమ్మ లాంటి మహిళా నాయకత్వం రావాలి :**

రాజకీయాల్లోకి మహిళా నాయకత్వం రావాలని... చంద్రబాబు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల స్ఫూర్తితో ఎంతో మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చి సక్సెస్ అయ్యారని మంత్రి తెలిపారు. గ్రామానికి చెందిన అరుణమ్మ వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడ్డా.. ఆడపిల్లల తల్లి అయినా.. రాజకీయంగా ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్నా పోరాట పటిమతో ఇక్కడ నిలదొక్కుకుని నాయకురాలిగా ఎదిగారని ప్రశంసించారు. సమాజం ఎదగాలంటే ఎలా మంచి చేయాలో ఆమెకు తెలుసుకాబట్టే ఈ రోజు ఓ మంచి నాయకురాలిగా గ్రామాన్ని ముందుకు నడిపిస్తున్నారని మంత్రి కొనియాడారు.


**రామన్నపేటకు మంత్రి వరాల జల్లు :**

రామన్నపేట గ్రామానికి మంత్రి కొండపల్లి వరాల జల్లు కురిపించారు. గ్రామస్తుల కోరిక మేరకు త్వరలోనే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడంతో పాటు వెంటనే మంచి నీటి కోసం రెండు బోర్లు వేయిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ స్మశాన వాటికతో పాటు ఎస్సీ కాలనీలో కొత్త కరెంటు పోల్స్ ఏర్పాటుకు ఎస్టిమేట్స్ వేయిస్తున్నట్టు తెలిపారు.

అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను రామన్నపేట గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్, పార్టీ నాయకురాలు ఆర్.అరుణ, జి.గోవింద, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో రెవెన్యూ సంబంధిత సేవలు, భూ సర్వే ప్రక్రియ మరియు ప్రజల దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు మరింత వేగంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అధికారులతో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి, మార్చికి సంబంధించిన మ్యుటేషన్లకు ఐదు రకాల కరెక్షన్స్ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన చేశాకే, వాస్తవ స్థితిగతుల ఆధారంగా కరెక్షన్స్ చేయాలని స్పష్టం చేశారు. మార్చి 31వ తేదీ నాటికి జిల్లాలో అందిన 22ఏ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షిస్తూ, పెండింగ్‌లో దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రెండు రోజుల్లో ఫారం 8 జారీ పూర్తి కావాలన్నారు. ఐవీఆర్ఎస్ సర్వేపై సమీక్షించారు. ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేవిధంగా సేవలను అందించాలని ఆదేశించారు. అన్నిరకాల సేవలపైనా 90 శాతం కంటే పైబడే సంతృప్తి వ్యక్తం కావాలని, ఆదిశగా పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, వివిధ దశల్లో ఉన్న వెబ్‌ల్యాండ్ పోర్టింగ్ పనులను గడువులోగా పూర్తి చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ముఖ్యంగా ఫేజ్-4 పరిధిలోని 126 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ 96,779.71 ఎకరాల వరకు పూర్తయిందని, మిగిలిన వెక్టరైజేషన్ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పాస్ పుస్తకాలు అందేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. కుల ధృవీకరణ పత్రాల సుమోటో వెరిఫికేషన్, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ, మరియు పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై అలసత్వం వహించకూడదని హెచ్చరించారు.

రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని, పౌర సరఫరాల విషయంలో రైస్ కార్డుల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కేఆర్ఆర్సి ఎస్డీసీ ఈ.మురళి, ఆన్లైన్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం పట్టణం 3వ డివిజన్‌లో మరియు విజయనగరం మండలం నారాయణపురం గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మరియు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున.

# గిరిజన ప్రాంతాల్లో మోడల్ విలేజ్ నిర్మాణం


## - గదబ, సావర తెగలకు రూ. 5 లక్షలతో పక్కా ఇల్లు



**పాచిపెంట, (రాజధాని వార్తలు):** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలక అడుగు పడింది. ముఖ్యంగా అంతరించిపోతున్న గిరిజన తెగలు నివసించే గ్రామాలను 'మోడల్ విలేజ్'లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇల్లు లేని గదబ, సావర వంటి తెగలకు చెందిన గిరిజనులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించనున్నారు. ఈ ఇళ్లను ఆధునిక పద్ధతులతో పాటు, గిరిజన ఆచారాలకు అనుగుణంగా ఉండే పాత కాలపు ఇంటి నమూనాలో (ట్రైబల్ ఆర్కిటెక్చర్) నిర్మించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. కనీసం 50 ఇళ్లు ఒకే చోట ఉండే గ్రామాలను ఎంపిక చేసి, అక్కడ పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి మోడల్ విలేజ్‌గా మార్చనున్నారు. ఈ పథకం అమలులో భాగంగా, పాచిపెంట మండలంలోని మంచాడవలస గ్రామాన్ని అధికారులు ప్రాథమికంగా ఎంపిక చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికే ఈ గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడారు. అక్కడ నివసిస్తున్న వారి ప్రస్తుత పరిస్థితులు, ఇళ్ల అవసరం మరియు భౌగోళిక వాతావరణాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి స్థాయి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఉన్నతాధికారులకు వివరించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# యువత భవిష్యత్తుకు ప్రాధాన్యం

## - విద్యార్థులు క్రమశిక్షణతో ముస్తాబు కావాలి - ఆరోగ్య సేవల మెరుగుపరచాలి : జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి




**పాచిపెంట, (రాజధాని వార్తలు):** యువత భవిష్యత్తుకు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అధిక ప్రాధాన్యనిస్తామని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పాచిపెంట మండలంలో జాయింట్ కలెక్టర్ బుధవారం పర్యటించారు. ముందుగా పాంచాలి జడ్పీహెచ్ స్కూల్ వద్ద జరుగుతున్న 'కెరియర్ మొబైల్ ఫెస్ట్ 2026' లో పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తుకు ముస్తాబు కావాలన్నారు. చదువుతో పాటు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. యువత తమ ఆసక్తి, అర్హతలకు అనుగుణంగా కెరియర్ ఎంపిక చేసుకునేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని జేసీ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, శిక్షణ సంస్థలు సమన్వయంతో మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం గురువినాయుడుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జేసీ సందర్శించి, అక్కడ వైద్య సిబ్బంది హాజరు, అందిస్తున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లు

## - ప్రభుత్వం అందించే భరోసాతో వృద్ధులకు సమాజంలో, కుటుంబంలో గౌరవం - ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరించి పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** వృద్ధాప్యంలో ఎటువంటి ఆధారం లేని వారికి 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లు కొండంత అం డగా ఉ ంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొ న్నారు. ప్రభుత్వం అందించే ఈ భరోసా వల్ల వృద్ధులకు సమా జంలో, కుటుంబంలో గౌరవం పెరుగుతోందని గుర్తుచేశారు. పార్వతీపురం మునిసిపాలిటీ పరిధిలో గల అగ్రహారం వీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరించి పింఛన్లను అందించారు. కార్యక్రమంలో భాగంగా అవ్వాతాతల ముంగిటకు స్వయంగా వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి, పింఛను సొమ్మును అందజేశారు. కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఈ పింఛను ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అలాగే వితంతువులకు, దివ్యాంగులకు, చేనేత కార్మికులకు, మత్స్యకారులకు ఈ పింఛను కొండంత భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, మున్సిపల్ కమిషనర్ డి పావని, మెప్మా పీడీ నాగభూషణరావు, డిఆర్డిఏ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com



# కలెక్టర్ కష్టానికి ప్రత్యేక గుర్తింపు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సరికొత్త ఆలోచనలు, నూతన ఒరవడి, పరిశ్రమల ఆకర్షణతో, ప్రభుత్వ పథకాలు నూరు శాతం అర్హులైన వారికి అందిస్తూ, ప్రభుత్వ సహకారంతో నెల్లూరు జిల్లాను అన్ని రంగాల అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఉన్నత స్థితిలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్న నెల్లూరు జిల్లా కలెక్టర్ కష్టానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర ప్రత్యేక గుర్తింపు. "వన్ మంత్... వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్" పై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు. పరిపాలన లో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల తీర్చేందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆలోచనల నుండి పుట్టిందే "వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్" కార్యక్రమం ఇప్పుడు విజయవంతంగా నిర్వహించబడుతూ ఇతర జిల్లాలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది. నెల్లూరు జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న వన్ మంత్... వన్ విలేజ్... ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మెచ్చుకున్నారు. వింజమూరు ప్రజా వేదిక సభలో సీఎం ప్రత్యేకంగా ఈ కార్యక్రమంపై ప్రస్తావించారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగు సార్లు రెవెన్యూ అధికారులు పర్యటించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు కృషి చేస్తారని, దీంతో రెవెన్యూ సమస్యలు చాలావరకు తగ్గుముఖం పడతాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించిన సీఎం ఛాంపియన్ ఫార్మర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం కూడా జిల్లాలో బాగా అమలు చేస్తున్నారని, వ్యవసాయ రంగంలో రైతులను చైతన్యపరిచేందుకు, నూతన విధానాలను ఛాంపియన్ ఫార్మర్ల ద్వారా ఇతర రైతులకు పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్, ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమాలను సీఎం ప్రత్యేకంగా పేర్కొంటూ కలెక్టర్ హిమాన్షు శుక్లను అభినందించారు.

# ఏసీబీ అధికారులు దాడుల్లో విఆర్ఓ వంశీ పట్టివేత



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** చేజర్ల మండలం ఆదురుపల్లి వద్ద ఏసీబీ అధికారులు దాడులు. చుక్కల భూములను మార్చేందుకు రైతు గంట అంజిబాబు నుండి 40,000 డిమాండ్ చేసిన ఏటూరు విఆర్ఓ వంశీ. ఆదురుపల్లిలో టీ అంగడి వద్ద రైతు 40,000 ఇస్తుండగా కాపు కాసి ఎ=ూ వంశీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# భారీగా పెరిగిన వాణిజ్య సిలిండర్ ధరలు

## - ఒక్కో సిలిండర్ పై 195 రూపాయలు పెంపు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. సిలిండర్ పై 195 రూపాయలు పెంచుతున్నట్లు చమురు సంస్థలు పేర్కొన్నాయి. ఈ పెంపు నేటి నుంచి అమల్లోకి వచ్చింది.

గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. దిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ. 2,078కి చేరింది.



# రాష్ట్రానికి ఒకే రాజధాని - అది అమరావతి

## - అమరావతి బిల్లుకు ఆమోదం లభించడం పట్ల ఎమ్మెల్యే ప్రశాంతమ్మ హర్షం - సీఎం చంద్రబాబు నాయకత్వం, విజన్‌తో రాష్ట్రానికి భద్రత - ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం రాష్ట్రానికి మరువలేని రోజని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి అవిరళ కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు విజన్‌తో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోం దని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి మరియు అమరావతి లక్ష్య సాధనలో యువ నాయకుడిగా నారా లోకేష్ చూపుతున్న చొరవ, పట్టుదల హర్షించదగ్గ విషయమని చెప్పారు. మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్... మన రాజధాని అమరావతి అని గర్వంగా చాటాలన్నారు. అమరావతి కోసం దీర్ఘకాలంగా పోరాడిన రైతుల త్యాగాలు ఇందుకు ప్రధాన కారణమని, ఈ చట్టబద్ధతతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింత




మెరుగవుతాయని ఆమె ఆకాంక్షించారు.

# ఒంటిమిట్టలో నేడు సీతారాముల వారి కళ్యాణం

## - నిండు పౌర్ణమిలో స్వామి, అమ్మవారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన టిటిడి అధికారులు - విద్యుత్తు వెలుగుల్లో దేదీప్యమానంగా వెలిగిపోతున్న రామాలయం,కళ్యాణం వేదిక పరిసరాలు - స్వామి, అమ్మవార్లకు తలంబ్రాలు అందించనున్న సీఎం చంద్రబాబు నాయుడు





విద్యుత్ దీపాల వెలుగులో వెలిగిపోతున్న ఒంటిమిట్ట

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఒంటిమిట్ట కోదండ రామాలయం శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణాన్ని బుధవారం పండు వెన్నెల్లో కనులపండవగా నిర్వహించడానికి తితిదే అధికారులు సకల ఏర్పాట్లు సిద్ధం చేశారు. విశాలమైన ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రామయ్య క్షేత్రం నుంచి జానకీరాముల పరిణయం సాగే స్థలి వరకు దేదీప్యమానంగా వెలిగేలా విద్యుత్తు దీపాలు అమర్చారు. ప్రాంగణాన్ని రమణీయంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ పెద్దలు, ప్రముఖులు, సామాన్య భక్తుల కోసం మొత్తం 122 గ్యాలరీలు ఏర్పాటు చేశారు.

ఒక్కో గ్యాలరీలో 500-600 మంది కూర్చు నేలా.. మొత్తం 60,070 మంది వీక్షించేలా సిద్దం చేశారు. లోనికి ప్రవేశించే సమయంలోనే ముత్యాల తలంబ్రాల పొట్లాలు రెండు, తిరుమల లడ్డూ ఒకటి అందించనున్నారు. పంపిణీకి 13 కియోస్కను సిద్ధం చేశారు. సాయంత్రం కల్యాణ మహోత్సవం: బుధవారంసాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు. ఉత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, ప్రభుత్వ పెద్దలు, ప్రముఖులు, సామాన్య భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ,పోలీసులు బందోబస్తుపై ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తం 2,624 మందితో పర్యవేక్షణ చేయనున్నారు.అదనపు ఎస్పీలు అయిదు మంది, డీఎస్పీలు 30, సీఐలు 98, ఎస్సైలు 226, ఏఎస్సై/హెడ్ కానిస్టేబుళ్లు 500, కానిస్టేబుళ్లు 1,116, మహిళా పోలీసులు 145, హోంగార్డులు 504 మందిని నియమించారు. తితిదే భద్రతా సిబ్బంది నిఘా ఉంటుంది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. డ్రోన్లతో చిత్రీకరిస్తారు. వాహనాల పార్కింగ్కు 18 స్థలాలను ఎంపిక చేశారు.

**సమ్మోహనం..మోహినీ రూపం**

ఒంటిమిట్ట కోదండ రామాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అయిదో రోజైన మంగళవారం ఉదయం పురుషోత్తముడు మోహినీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటలకు గ్రామోత్సవం వేడుకగా చేపట్టారు. ఆలయ మాడ, గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు ఆద్యంతం కన్నుల పండువగా సాగింది.

# హనుమ జయంతి సందర్భంగా మర్రి ఆకుపై కార్వింగ్‌తో హనుమాన్ చిత్రం...సోమా



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రముఖ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మా రత్నం హనుమ జయంతి పురస్కరించుకుని మర్రి ఆకుపై క్వారింగ్‌తో హనుమాన్ చిత్రాన్ని అద్భుతంగా వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో హనుమాన్ జన్మదినోత్సవాన్ని సమయం మరియు సంప్రదాయాలను బట్టి వేర్వేరుగా జరుపుకుంటారు భారతదేశంలో చాలా ఉత్తర రాష్ట్రాల్లో ఈ పండుగను హిందూ మాసం చైత్ర మాసంలో పౌర్ణమి రోజున జరుపుకుంటారు తెలుగు రాష్ట్రాలలో తెలుగు క్యాలెండర్ ప్రకారం వైశాఖ మాసంలో బహుళ దశమి నాడు ఆంజనేయ జన్మదినాన్ని జరుపుకుంటారు కర్ణాటకలో హనుమాన్ జన్మదినాన్ని మార్గశిర మాసంలో లేదా వైశాఖమాసంలో శుక్ల పక్ష త్రయోదశినాడు జరుపుకుంటారు అయితే కేరళ మరియు తమిళనాడు వంటి కొన్ని రాష్ట్రాలలో దీనిని ధనుమాసంలో జరుపుకుంటారు తూర్పు రాష్ట్రమైన ఒడిశాలో హనుమాన్ జన్మదిన పాన సంక్రాంతి నాడు జరుపుకుంటారు ఇది ఒడియా నూతన సంవత్సరంలో ఏకీభవిస్తుంది అని తెలిపారు. సోమా

# మార్కాపురం బస్సు ప్రమాదానికి సంబంధించిన కేసులో బస్సు యజమాని డ్రైవర్ అరెస్ట్

## - బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం - పోలీసు దర్యాప్తులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి - తక్కువ జీతంకు లైసెన్స్ లేని డ్రైవర్‌తో డ్రైవింగ్ - కండిషన్ లేని బస్సుతో గత ఎనిమిది నెలలుగా ట్రిప్పులు - మీడియా సమావేశంలోపూర్తి వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి

**మార్కాపురం రూరల్, (రాజధాని వార్తలు):** మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యజమాని హరికృష్ణారెడ్డి, డ్రైవర్ యువరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వేరేవారికి అధిక జీతం ఇవ్వాల్సి వస్తుందని.. అందుకే లైసెన్స్ లేని యువరాజ్‌ను ట్రావెల్స్ యాజమాన్యం డ్రైవర్‌గా పెట్టుకున్నట్లు డీఎస్పీ నాగరాజు మీడియా సమావేశంలో వెల్లడించారు. "ఎనిమిది నెలల క్రితం సెకండ్ హ్యాండ్ బస్సును హరికృష్ణారెడ్డి కొనుగోలు చేశారు. బస్సు కండిషన్ సరిగా లేదని తెలిసినా నడిపిస్తున్నారు. ఈ బస్సు వినుకొండ మీదుగా గమ్యస్థానానికి వెళ్లాల్సి ఉంది. ప్రయాణంలో తరచూ రిపేరు వస్తుండటంతో జాతీయ రహదారి మీదుగా మార్కాపురం వైపు మళ్లించారు" అని డీఎస్పీ వెల్లడించారు. తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరికి వెళ్తున్న హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. గత నెల



26న రాయవరం వద్ద టిప్పర్ను ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో 14 మంది సజీవ దహనం కాగా.. మరో 29 మందికి గాయాలయ్యాయి.

# నేతన్నల సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం



**గూడూరు, (రాజధాని వార్తలు):** ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా చేనేతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నేటి నుండి చేనేతలకు 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడకాన్ని ఉచితంగా కల్పిస్తుందని దీని ద్వారా అనేకమంది చేనేతలకు ఎంతో ఉపయోగకరమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. బుధవారం గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చెన్నూరు గ్రామంలో పర్యటించి పలువురు చేనేత కార్మికుల నివాసాలకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. అలాగే మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో చేనేతలు తన విజయానికి ఎంతో సహకారం అందించారని మీరు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు నేటి నుండి 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడకంకు ఉచితంగా ఇస్తుందని మర మగ్గాల వారికి 500 యూనిట్లు ఉచితంగా ఇస్తుందని తెలిపారు. విద్యుత్ మీటర్లు మృతి చెందిన పెద్దల పేరుతో ఉన్నాయని పలు వురు చేనేతలు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తారని తెలి పారు. ఎవరైనా అనారోగ్యంతో చికిత్స చేయించుకొని ఉంటే వాటి రసీదులు ఎమ్మెల్యే కార్యాలయంలో అందిస్తే సీఎం సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ గుండాల లీలా వతి, తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి,గూడూరు నెంబర్ 24 పిఏసిఎస్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి స్థానిక నాయకులు వైయస్సార్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఈ భారతీయులూ 'లెక్క'లోకి వచ్చేనా?

వ్యవస్థాగత వివక్షలకు అతి దారుణంగా లోనవుతున్న వారు డీనోటిఫైడ్ ట్రైబ్స్ (విముక్త జాతులు-డీఎన్‌టీ), నొమాడిక్ ట్రైబ్స్ (సంచార తెగలు-ఎన్‌టీ), సెమీ నొమాడిక్ కమ్యూనిటీస్ (అర్ధ సంచార సామాజికులు -ఎస్ఎన్‌టీ) అనడంలో సందేహం లేదు. మరి, స్వతంత్ర భారతదేశ ప్రప్రథమ పూర్తిస్థాయి 'కుల గణన' ఈ వర్గాల వారికి న్యాయం చేస్తుందా? ఇంతవరకు అలాంటి ఆశావహ సంకేతాలు ఏవీ కానరావడం లేదు. 17 సంవత్సరాల జాప్యంతో జనాభాగణన-2027ను నిర్వహిస్తున్న భారత రిజిస్ట్రార్ జనరల్ డీఎన్‌టీ/ఎన్‌టీలను 'కుల గణన'లో భాగం చేసే విషయమై పెదవి విప్పడం లేదు. ఆ దురదృష్టకర భారతీయులను 'కుల గణన'లో భాగం చేస్తారా అనే ప్రశ్నకు సూటిగా సమాధానమిచ్చేందుకు ప్రభుత్వం నిరాకరిస్తోంది. తమను కులగణనలో చేర్చేలా ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు చివరి ప్రయత్నంగా ఆ సామాజికుల ప్రతినిధులు దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను దేశ సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కుల గణనలో డీఎన్‌టీ/ఎన్‌టీలను చేర్చే విషయమై భారత రాజ్య వ్యవస్థ చూపుతున్న సౌమ్య వ్యతిరేకత బ్రిటిష్ వలసపాలకులు ఆ వర్గాల పట్ల అనుసరించిన క్రూర విధానాలను కొనసాగించడమేనని నిష్కర్షగా చెప్పక తప్పదు. విముక్త జాతులు, సంచార తెగలకు జరిగిన చారిత్రక అన్యాయం అంతా ఇంతాకాదు. ఆ అన్యాయం ఇప్పటికీ దాదాపుగా అదే రీతిలో కొనసాగుతోందనేది ఒక కఠోర వాస్తవం. ఆ చారిత్రక అన్యాయాన్ని రూపుమాపి, ఆ వర్గాలకు న్యాయం చేసేందుకు సంపూర్ణ కులగణనతో కూడిన జనాభా గణన--2027 ఒక చరిత్రాత్మక అవకాశం కల్పిస్తోంది. మరి ఈ అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేయకపోవడమంటే భారత రాజ్య వ్యవస్థ ఒక విధ్యుక్త ధర్మనిర్వహణలో తనకుతానుగా విఫలమయినట్టే, సందేహం లేదు. భారతీయ సమాజంలో పూర్తిగా అట్టడుగు వర్గాలైన డీఎన్‌టీ/ఎన్‌టీల ఉనికి గురించి అత్యధికులకు తెలియనే తెలియదనడం ఎంతమాత్రం సత్యదూరం కాదు. విద్యావంతులైన భారతీయులు దళితుల ఉనికిని గుర్తిస్తారు. గుర్తించక తప్పని పరిస్థితులు ఉన్నాయనేది ఎవరూ కాదనలేని ఒక వాస్తవం. 'గిరిజనుడు' అంటే అడవుల్లో నివసించేవాడనే భావన చాలామందిలో పాదుకుపోయి ఉన్నది. అయితే విముక్త జాతులు (డీనోటిఫైడ్ ట్రైబ్స్) అన్నా సంచార తెగలు, అర్ధ సంచార తెగల వారి విషయమై అత్యధిక భారతీయులకు ప్రాథమిక అవగాహన సైతం లేదని చెప్పక తప్పదు. మన సామాజిక విశ్వంలో బెనర్జీలు, గౌడలు, గోగోయిలు, అయ్యర్లు, అయ్యంగార్‌లు, ఝాలు, మీనన్‌లు, మిశ్రాలు, పట్నాయక్‌లు, రావులు, సింగ్‌లు, తివారీలు లేదా యాదవ్‌లతో నిండిపోయి ఉన్నది. అందులో బెహ్రూపియా, బిర్హోర్, ఫకీర్, గడియా లోహర్లు, జోగీలు, కల్బేలియాలు, కొల్హాటీలు, లంబాడాలు, బంజారాలు, మాల్దారీలు, పెర్నాలు, సాంసీలు, సపేరాలు, గుజ్జర్లు, ఎరుకలు మొదలైనవారికి తావు లేనేలేదు. వారి అస్తిత్వం మన కళ్లకు ఆనదు. అసలు అటువంటివారు మన ధరిత్రిపై నడయాడుతున్నారన్న వాస్తవాన్ని గుర్తించనే గుర్తించం కదా. పశ్చిమ బెంగాల్‌లోని డీనోటిఫైడ్ ఖేరియా సబర్, లోధా తెగలపై జరుగుతున్న క్రూర, వ్యవస్థీకృత వేధింపులపై రచయిత్రి మహాశ్వేతాదేవి 2007లో రాసిన ఒక వ్యాసం శీర్షిక 'ఙ్ఫవస, ఙబఎఅశ్రీఙ్ఫవస, దీబ్‌ష్రత్ర-వతీవస' వర్తమాన భారతదేశంలోని డీఎన్‌టీ/ఎన్‌టీ సామాజికుల దుస్థితికి అద్దం పడుతోంది. పేదలు, దళితులు, ఎల్‌జీబీటీక్యూలు ఎదుర్కొంటున్న అవస్థలు, అన్యాయాలు అన్నిటికీ లోనవుతున్న ఒకే ఒక్క సామాజిక వర్గం ఏదైనా ఉంటే అది డీఎన్‌టీ/ఎన్‌టీలే అనడం అసత్యమేమీ కాదు. పేద ప్రజలకు మాదిరిగానే వారికి విద్యా సదుపాయాలు అందుబాటులో లేవు, ఉపాధి అవకాశాలు మృగ్యం, జీవిత హుందాకు అవసరమైన ప్రాథమిక వసతులు వారికి గగన కుసుమాలే. దళితుల వలే వారు కూడా నానా వివక్షలను, అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల మాదిరిగానే ప్రధాన స్రవంతి నుంచి వారూ వెలివేతకు గురయ్యారు. ఎల్‌జీబీటీక్యూ వ్యక్తుల మాదిరిగానే వారూ కళంకితులు. తరతరాలనాటి కళంకాలు వారిని ఎంతకూ వీడడం లేదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అమెరికాకు అక్కడి ఆదిమవాసులు ఎలాంటివారో వర్తమాన భారతదేశానికి విముక్త జాతులు, సంచార తెగలవారు అలాంటివారు. విముక్త జాతులు, సంచార తెగలు ఆధునికీకరణ బాధితులు. ఔషధ మొక్కలు, సంప్రదాయ చికిత్సలు, పశుపాలన సంబంధిత జ్ఞాన విజ్ఞానాలను, నేత, అల్లికలు తదితర చేతి వృత్తుల నైపుణ్యాలను ఒక తరం నుంచి మరో తరానికి అందిస్తూ వస్తోన్న విశిష్ట సంస్కృతీ సంపన్నులు ఈ తెగలవారు. పారిశ్రామిక నాగరికత వారి జీవనోపాధులను నిర్మూలించింది. ఆధునిక వైజ్ఞానిక పురోగతి వారి జ్ఞానసంపదను తూష్ణీకరించింది. వారి వృత్తి నైపుణ్యాలు అడవిగాచిన వెన్నెల అయిపోయాయి. భారత రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూలులో లేని వందలాది భాషల వ్యవహర్తలు వారు. అయితే వారి భాషలు కేవలం 'మాండలికాలు'గా ప్రాధాన్యం కోల్పోయాయి. ఆ మౌఖిక భాషలలోని అపూర్వ జ్ఞానసంపద వ్యర్థమైపోతోంది. ప్రదర్శన కళల్లో నిష్ణాతులు, వ్యాయామ అభ్యాసాలలో ఆరితేరినవారైనప్పటికీ కనీస గుర్తింపులేక అల్లల్లాడిపోతున్నారు. వారికీ దురవస్థలను కల్పించింది 1871 నాటి క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్.. ఆ చట్టం ప్రకారం వారు పుట్టుకతోనే నేరస్థులుగా పరిగణితులు అయ్యారు. అనేక ఆంక్షలకు గురయ్యారు. కన్న ఊళ్ల నుంచి, సొంత కుటుంబాల నుంచి దూరం కావాల్సిన దుస్థితికి లోనయ్యారు. 1952లో ఆ చట్టాన్ని రద్దు చేసినా, తమకు ఆపాదించిన కళంకాల నుంచి ఇప్పటికీ విముక్తి పొందలేకపోతున్నారు. 1871 చట్టం రద్దుతో ఆ చట్టం పరిధిలోని వారందరూ డీనోటిఫై అయ్యారు. హిందీ వ్యక్తీకరణ 'విముక్తి' అనేది ఆ డీనోటిఫికేషన్ స్ఫూర్తిని బాగా ప్రతిబింబిస్తుంది.

# అమరావతికి ఆమోదం ఏపీకి ఓ చారిత్రాత్మక మైలురాయి



**ఒంగోలు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు యొక్క దూరదృష్టి, నాయకత్వం,అమరావతి నిర్మాణం తోబాటు అమరావతిని రాజధానిగా చేసే లక్ష్య సాధనలో యువ నేత, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదల ప్రశంసనీయమని ఒంగోలు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన ఒంగోలులోని తన కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి జనార్ధన్ రావు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన స్ఫూర్తిని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నాయకత్వం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధితో బాటు అమరావతి లక్ష్య సాధనలో యువ నాయ కుడిగా నారా లోకేష్ చూపుతున్న చొరవ, పట్టుదల ప్రశంసనీయమని ఆయన తెలిపారు.రైతులతో సమన్వయం చేస్తూ రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు. అమరావతి కోసం 1631 రోజులు దీర్ఘకాలంగా పోరాడిన రైతుల త్యాగాలు, వారి కన్నీళ్ళే ఈ విజయానికి మూల కారణమని ఆయన సుదీర్ఘ కాలంగా అప్పటి ప్రభుత్వంతో పోరాడిన స్తానిక రైతులు, మహిళా రైతులను ఎమ్మెల్యే జనార్ధన్ హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ చట్టబద్ధతతో రాష్ట్రానికి స్థిరత్వం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అమరావతి దేశంలోనే చారిత్రక రాజధానిగా ప్రపంచ పటంలో నిలిపేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జనార్ధన్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల వెంట ఒంగోలు నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రత్యేక విచారణ బృందం నేడు విచారణ






**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత ఫిబ్రవరి 28న జరిగిన బాణాసంచా ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ (ప్రత్యేక విచారణ బృందం) బుధవారం విచారణ నిర్వహించింది. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రే షన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్, ఈగల్ ఐజి.ఆకే రవికృష్ణ వేట్లపాలెంలో ప్రమాదానికి గురైన బాణాసంచా పరిశ్రమ ప్రాంతాన్ని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి సందర్శిం చారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా విచారణ విచారణ కమిటీ సభ్యులు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ మీడియాను ఉద్దేసించి మాట్లాడుతూ.. సామర్లకోట బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన సంఘటనలో 28 మంది చనిపోగా ముగ్గురుకు గాయాలు అయ్యాయన్నారు. ఈ సంఘటనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన చర్యలు తీసుకుందని దీనిపై మరింత క్షుణ్ణంగా ఎంక్వైరీ చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిందని, ఈ ఎంక్వైరీ కమిటీ బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరగడానికి గల కారణాలు, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను, గత కొద్ది నెలల క్రితం జరిగిన సంఘటనపై కమిటీ సూచించిన సూచనలు ఎంతవరకు ఇక్కడ అమలయ్యాయి వంటి అంశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఇప్పటికే కొంత సమాచారం సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎంక్వయిరీలో భాగంగా నేడు బాణసంచ పేలుడు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, ప్రమాదం నుంచి బయటపడ్డ ఇద్దరు వ్యక్తులను విచారించడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై సంబంధిత అధికారులు రెవిన్యూ, పోలీస్, ఫైర్, కార్మిక, ఫ్యాక్టరీస్ ఇతర అధికారులను కూడా విచారించడం జరిగిందన్నారు. డిపిఓ నుంచి ఇంకొంత సమాచారం సేకరించాల్సి ఉందని వీటన్నిటినీ క్రోడీకరించుకుని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక పరిశీలన ప్రకారం ఈ సంఘటనలో ప్రభుత్వం నుంచి జారి చేసిన లైసెన్స్‌కు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. నిబంధనల ప్రకారం 15 కిలోల ముడుసరుకు, పదిమంది కంటే తక్కువ కార్మికులు ఉండాల్సిన చోట వందల కిలోలు ముడి సరుకుతో పాటు, 38 మందికి పైగా పనివారు ఉన్నట్లు గుర్తించామన్నారు. బాణసంచా తయారీ కేంద్రం వద్ద షెడ్ల నిర్మాణంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. వీటన్నిటిని బట్టి ప్రమాద నివారణ జాగ్రత్తలు సక్రమంగా పాటించలేదని గమనించామన్నారు. ఇదే ప్రాంతంలో ఇలాంటి మరికొన్ని యూనిట్లు ఉన్నాయని వీటిన్నిటిలో భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టంలోని అన్ని నిబంధనలు కఠినంగా అమలు అయ్యేలా తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో ఎంక్వయిరీ కమిటీ వెంట పెద్దాపురం ఆర్డీవో ఎన్.శ్రీధర్, నోడల్ అధికారి బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన స్వామి సేవలో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ దంపతులు




**ఆలమూరు, (రాజధాని వార్తలు):** ఐదు వేల ఏళ్ల నాటి అతి పురాతనమైన నారద మహర్షి చేత ప్రతిష్టమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయాన్ని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం విద్యాసాగర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులు స్వామి వారి విశిష్టత గురించి విద్యాసాగర్ దంపతులకు తెలియజేశారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాన్ని అందించి, వేదాశీర్వచనం చేశారు. అతి పురాతనమైన జనార్ధన స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్, చింతలూరు సొసైటీ అధ్యక్షులు నల్లా వెంకన్న, ద్విభాష్యం సుబ్బలక్ష్మి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎనర్జి ప్లాంట్ పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం రామేశంపేట సమీపంలోని అనూరు గ్రామంలో 15 మెగావాట్ల సామర్థ్యంతో వ్యర్థాలను విద్యుత్తుగా మార్చే (వేస్ట్ -టు -ఎనర్జీ) ప్లాంట్ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ పి సురేష్ కుమార్, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాథమిక నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ప్రాజెక్ట్ ఇంజినీర్లు, సైట్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రాజెక్ట్ సమయపట్టిక, పర్యావరణ పరిరక్షణ చర్యలు, వ్యర్థాల సేకరణ విధానం, ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం వినియోగం వంటి అంశాలపై సవివరంగా చర్చించి పలు సూచనలు, ఆదేశమలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్ పెద్దాపురం, సామర్లకోట మున్సిపాలిటీ కమిషనర్లకు స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్స్ మెరుగు పరచడంపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు. పట్టణాలలో పారిశుధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని, డోర్-టు-డోర్ చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి, పొడి వ్యర్థాలను వేరు చేయడంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. అలాగే శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# అమరావతికి కేంద్రం మద్దతు హర్షనీయం : ఎమ్మెల్యే



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజదాని అమరావతే అని కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో మద్దతు ప్రకటిం చడం పట్ల పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప హర్షం వ్యక్తం చేశారు. పెద్దాపురం పట్టణంలోని అంకయ్య పేట చేనేత సొసైటీ ఆవరణలో బుధవారం విలేకరులతో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అమరావతి రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. తెలుగు ప్రజల చిరకాల కలను ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలోనూ మద్దతు ప్రకటించడంపై ప్రజలు హర్షతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట నాయకులు రాజా సూరిబాబు రాజు తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, ఐవిఆర్ఎస్‌ల ప్రత్యేక దృష్టి పెట్టాలి



**తిరుపతి, (రాజధాని వార్తలు):** మ్యుటేషన్, 22 ఏ, రీ-సర్వే, రెవెన్యూ, పిజిఆర్ఎస్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, ఐవిఆర్ఎస్‌ల ప్రత్యేక దృష్టి పెట్టాలని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. తిరుపతి డివిజన్ పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామశీలో బుధవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి డివిజన్, పెనగలూరు మండలం, తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ఆకస్మికంగా తనిఖీ చేసి మ్యుటేషన్లు, పాస్‌బుక్ పంపిణీ, పీజీఆర్ఎస్, ఐవీఆర్ఎస్ మరియు రీసర్వే ప్రక్రియ పురోగతి గురించి ఆరా తీసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామాన్ని సందర్శించి, మండల ఎంపీడీఓ, తహశీల్దారు, సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీలో పాల్గొని లబ్ధిదారులతో పెన్షన్ పంపిణీ చేసే విధానాన్ని గురించి అడిగారు.. అనంతరం నారాయణ నెల్లూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయ సిబ్బంది వారు ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. మ్యుటేషన్, 22 ఏ, రీ-సర్వే, రెవెన్యూ, పిజి ఆర్ఎస్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, ఐవిఆర్ఎస్‌ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సచివాల సిబ్బందికి కేటాయించిన విధులను అంకిత భావంతో పూర్తి చేయాలన్నారు. అలా చేయని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో విజయరావు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ టాప్‌లో ధురంధర్ డైరెక్టర్!



ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మూవీ ధురంధర్ 2. జియో పాలిటిక్స్ పరంగా సరికొత్త చర్చకు తెరలేపిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డుల్ని తిరగరాస్తూ వసూళ్ల భీభత్సాన్ని సృష్టిస్తోంది. ఫస్ట్ పార్ట్ కొన్ని దేశాల్లో బ్యాన్ కావడంతో ధురంధర్ 2ని కూడా బ్యాన్ చేస్తారనే అనుమానాలు తలెత్తాయి. కానీ ఎక్కడా బ్యాన్‌కు గురి కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా వసూళ్ల సునామీని సృష్టిస్తూ రికార్డుల్ని తిరగరాస్తోంది. ఇప్పటికే పలు రికార్డుల్ని తరిగరాసిన ధురంధర్ 2 సరికొత్త రికార్డుల దిశగా పయనిస్తూ చర్చనీయాంశంగా మారింది. మార్చి 19న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ అయినా ఈ సినిమా ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో వరల్డ్ వైడ్‌గా రూ.1457 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. కేవలం విడుదలైన పదిహేను రోజుల్లోనే దాదాపు రూ.1500 కోట్ల మార్కుని చేరుకోవడం ఓ రికార్డుగా ట్రేడ్ వర్గాలు, ట్రేడ్ ఎనలిస్ట్‌లు చెబుతున్నారు. ఈ సినిమాతో ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండియాగా మారిపోయాడు దర్శకుడు ఆదిత్యధర్. దర్శకుడిగా ధురంధర్ రెండు భాగాలతో కలిపి చేసింది మూడు సినిమాలే అయినా ఒక్కసారిగా వార్తల్లో నిలిచి దేశ వ్యాప్తంగా హాట్ అయ్యాడు. దీంతో ఆదిత్యధర్ ఐఎండీబీ పాపులర్ ఇండియన్ లిస్ట్‌లో ఫస్ట్ ప్లేస్‌ని ఆక్రమించాడు. ప్రముఖ అంతర్జాతీయ సినీ డేటా బేస్ సంస్థ ఐఎండీబీ తాజాగా ఈ వారానికి మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ జాబితాను విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు 20 కోట్ల మందికి పైగా సందర్శించే నెటిజన్‌ల సెర్చ్, ట్రెండ్స్, పేజ్ వ్యూస్ ఆధారంగా ఈ ర్యాంకులను ప్రకటించింది. ఈ జాబితాలో ప్రధానంగా స్టార్ హీరో, హీరోయిన్‌లే అగ్రస్థానంలో నిలుస్తుంటారు. కానీ ఈసారి సరికొత్త రికార్డును సృష్టిస్తూ దర్శకుడు ఆదిత్యధర్ నంబర్ 1 స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. దీనికి ప్రధాన కారణం ఆదిత్యధర్ తెరకెక్కించగా రీసెంట్‌గా విడుదలై సంచలనం సృష్టిస్తున్న ధురంధర్ 2 మూవీ. రికార్డు స్థాయిలో రాకెట్ వేగంతో కలెక్షన్‌ల సునామీని సృష్టిస్తూ వరుస రికార్డుల్ని అధిమిస్తూ బాక్సాఫీస్ వద్ద ధురంధర్ ది రివేంజ్ దూసుకుపోతోంది. ఈ మూవీతో దర్శకుడు ఆదిత్యధర్ పాపులర్ కాగా అతనితో పాటు ఈ మూవీలో నటించిన నటీనటులు కూడా ఐఎండీబీ సైట్‌లో అనూహ్య రీతిలో ఊహించని స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఈ జాబితాలో దర్శకుడు ఆదిత్యధర్ మొదటి స్థానాన్ని సొంతం చేసుకోగా హీరోయిన్ సారా అర్జున్ సెకండ్ ప్లేస్‌ని దక్కించుకుంది. ధురంధర్ 2లో సారా అర్జున్ యలీనాగా ప్రేక్షకుల్ని ఫిదా చేయడం తెలిసిందే. అయితే హీరో రణ్‌వీర్ సింగ్ మాత్రం మూడవ స్థానాన్ని దక్కించుకోవడం గమనార్హం. జస్కీరత్ సింగ్ రంగీగా, హమ్జాగా తనదైన స్టైల్లో నటించి రణ్‌వీర్ ఓ రేంజ్‌లో ఆకట్టుకుని అందరిని ఆశ్చర్య పరిచాడు. దీంతో అతన్ని మూడవ స్థానం వరించింది. ఇక ఈ మూవీలో నటించిన సువీందర్ విక్కీ 18వ స్థానాన్ని, డానిష్ పాండోర్ 25వ స్థానాన్ని, మాధవన్ సహాయకుడిగా నటించిన మానవ్ గోహిల్ 38వ ప్లేస్‌ని దక్కించుకోవడం గమనార్హం.

# తెలుగు అబ్బాయిలపై డైరెక్టర్ మానస శర్మ ప్రశంసలు!



సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన 'రాకాస' సినిమా ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్స్‌లో దర్శకురాలు మానస శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. తెలుగు అబ్బాయిల గురించి ఆమె పాజిటివ్‌గా స్పందించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. అసలు ప్రమోషన్స్‌లో ఏం జరిగింది? ఈ సినిమా కథాకమామిషు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. రీసెంట్ ప్రమోషన్స్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు మానస శర్మ చాలా కూల్‌గా సమాధానమిచ్చారు. వెబ్ సిరీస్ ప్రపంచం నుండి వెండితెరకు దర్శకురాలిగా పరిచయం అవుతున్న ఆమెను అందరూ ప్రశంసిస్తుంటే ఎలా అనిపిస్తుందని అడగ్గా.. "తెలుగు అబ్బాయిలు చాలా మంచోళ్లు.. అమ్మాయిలు ఏం చేసినా బాగా ఎంకరేజ్ చేస్తున్నారు" అంటూ వారిపై ప్రశంసలు కురిపించారు. పక్కనే ఉన్న హీరో సంగీత్ శోభన్ కూడా జోక్యం చేసుకుని, "ఆమె శ్రీకాకుళం అమ్మాయి, గోల్డ్ మెడలిస్ట్.. ఆమె టాలెంట్‌ను గుర్తించి అందరూ పాజిటివ్‌గా సపోర్ట్ చేస్తుంటే సంతోషంగానే ఉంటుంది కదా" అని తెలుగు యూత్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఇక సినిమా విషయానికి వస్తే, 'రాకాస' కేవలం హారర్ సినిమా మాత్రమే కాదు. ఇందులో ఫాంటసీ మరియు కామెడీ అంశాలను కూడా దర్శకురాలు అద్భుతంగా మేళవించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఒక చిన్న ఊరిని పట్టి పీడిస్తున్న ఒక క్రూరమైన 'రాకాసి' చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అసలు ఆ రాక్షసుడు ఎక్కడి నుండి వచ్చాడు? ఊరి ప్రజలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నాడు? అనే పాయింట్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. నిహారిక కొణిదెల నిర్మించిన ఈ చిత్రం టెక్నికల్‌గా కూడా చాలా రిచ్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో హీరో సంగీత్ శోభన్ తన ప్రేయసి కోసం ఆ ఊరికి వచ్చి, అనుకోకుండా ఆ రాక్షసుడి ఉచ్చులో చిక్కుకుంటాడు. స్వతహాగా పిరికివాడైన హీరో, ఆ భయంకరమైన రాక్షసుడిని ఎలా ఎదుర్కొన్నాడు అనేది చాలా ఫన్నీగా చూపించబోతున్నారు. ముఖ్యంగా సీనియర్ నటుడు బ్రహ్మాజీతో కలిసి సంగీత్ చేసే హంగామా సినిమాకు హైలైట్ అని తెలుస్తోంది. సంగీత్ శోభన్ మార్క్ కామెడీ టైమింగ్, బ్రహ్మాజీ హ్యూమర్ వెండితెరపై నవ్వులు పూయించడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. వేసవి కానుకగా ఏప్రిల్ 3వ తేదీన రేపు 'రాకాస' గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఒక మహిళా దర్శకురాలికి తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న మద్దతు చూస్తుంటే చాలా ముచ్చటగా ఉంది. టీజర్, ట్రైలర్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా, థియేటర్లలో ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి. హారర్‌తో పాటు కడుపుబ్బ నవ్వించే కామెడీని కోరుకునే వారికి ఈ సినిమా ఒక మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. మన శ్రీకాకుళం అమ్మాయి మానస శర్మకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుందాం!

# 'జన నాయగన్' రిలీజ్ వివాదం ఓ కుట్ర?



కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధినేత దళపతి నటించిన చివరి సినిమా జన నాయగన్. విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తూ చేసిన చివరి సినిమా ఇది. నటకు గడ్ బై చెబుతూ రాజకీయ అంశాల నేపథ్యంలో రూపొందిన సినిమా ఇది. జనవరి 9న పొంగల్ రేసులో భాగంగా రిలీజ్ చేయాలని మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. అంతే కాకుండా విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో భారీ స్థాయిలో ఆయనకు ఓ ఫేర్‌వెల్ మూవీలా ఉండాలని అన్ని జాగ్రత్తలు తీసుకుని పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయాలని అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అనూహ్యంగా సెన్సార్ వివాదం తలెత్తడంతో జనవరి 9న రిలీజ్ ఆగిపోయింది. అక్కడి నుంచి కథ అనేక మలుపులు తిరుగుతూ ఫైనల్‌గా తమిళనాడు ఎన్నికల కారణాల చేత ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. రిలీజ్ పేరెత్తితే ఎలక్షన్ కోడ్ అని కొందరు, రివైజింగ్ కమిటీ క్లియరెన్స్ ఇంకా రాలేదని మరి కొందరు, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తరువాత రిలీజ్ అవుతుందని మరి కొందరు ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉంటే జన నాయగన్ రిలీజ్ వివాదంపై హీరో విజయ్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయ్ జన నాయగన్ రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత కొన్ని నెలలుగా ఈ సినిమా రిలీజ్ విషయంలో సందిగ్ధత నెలకొన్ని విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సినిమా రిలీజ్ వివాదంపై కీలక ఆరోపణలు చేశారు. సినిమా విడుదల విషయంలో కుట్ర జరుగుతోందన్నారు. తనకు న్యాయం కావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. –కరూర్ ఘటన ఒక ఉమ్మడి కుట్ర అని చాలా మంది చెబుతున్నారు. మీకు న్యాయం జరగాలని నేను ఎలా అయితే కోరుతున్నానో నాకు అలాగే న్యాయం జరగాలని కోరుతున్నా అన్నారు. దీంతో విజయ్ జన నాయగన్ రిలీజ్ వెనుక కుట్ర కోణం దాగి ఉందని, విజయ్‌ని రాజకీయంగా దెబ్బ కొట్టాలన్న ఆలోచనలో భాగంగానే సినిమాని విడుదల కానివ్వడం లేదనే చర్చ తమిళనాట మొదలైంది. గత కొన్ని నెలలుగా ఇదే అనుమానాన్ని విజయ్ అభిమానులు వ్యక్తం చేయడం, అదే విషయాన్ని తాజాగా ఎన్నికల ప్రచార సభలో విజయ్ స్పష్టం చేయడం తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ ఆరోపణల నేపథ్యంలో తమిళ నాడులోని కీలక రాజకీయ వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉంటే జన నాయగన్ మూవీని తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తరువాత అంటే మేలో కానీ జూన్ ప్రారంభంలో కానీ రిలీజ్ చేస్తారనే వార్తలు షికారు చేస్తున్నాయి. అయితే వీటిపై మేకర్స్ ఇంత వరకు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. జూన్‌లో ఇదే నిర్మాణ సంస్థ నిర్మించిన టాక్సిక్ రిలీజ్ కానున్న నేపథ్యంలో జన నాయగన్ రిలీజ్ అయ్యే అవకాశం లేదని, మేలో రిలీజ్ అయ్యే అవకాశం ఉందని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి.

# ఆ నిర్మాత సలహా వల్లే నటిగా ఈ స్థాయిలో ఉన్నా



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక మైన స్థానం సంపాదించుకున్న నటి దివ్యా దత్తా మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం ఆమె నటించిన చిరాయా వెబ్ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతూ మంచి స్పందన అందుకుంటోంది. ఈ సిరీస్‌తో ఆమె తన నటనా ప్రయాణాన్ని కొత్త కోణంలో మళ్లీ నిర్వచించుకుంటూ, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో కూడా తన ప్రత్యేకతను చాటుతున్నారు. దివ్యా దత్తా కెరీర్‌ను పరిశీలిస్తే, అది సాధారణ ప్రయాణం కాదు. కెరీర్ ప్రారంభంలో అవకాశాల కోసం ఎదురు చూసిన ఆమెకు నిజమైన టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది వీర్ జారా. ఈ సినిమా సక్సెస్ తర్వాత ఆమెకు ఇండస్ట్రీలో గుర్తింపు పెరిగింది. అయితే, అదే సమయంలో వచ్చిన వరుస అవకాశాలు ఆమెను ఒక కీలక నిర్ణయం తీసుకునే దశకు తీసుకెళ్లాయి. వీర్ జారా తర్వాత దివ్య దత్తాకు భారీ అవకాశాలు క్యూ కట్టగా వాటిలో ఏకంగా 20 సినిమాలకు సైన్ చేసిన దివ్యా, ఆ అవకాశాలను ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై సందిగ్ధంలో పడినట్టు తెలిపారు. అప్పుడు ప్రముఖ నిర్మాత ఆదిత్య చోప్రా ఇచ్చిన సలహా ఆమె జీవితాన్ని మలిచినట్టు దివ్య వెల్లడించారు. డబ్బు కోసమే సినిమాలు చేస్తావా? లేక మంచి నటిగా ఒక లెగసీని వదిలి వెళ్తావా? అని ఆదిత్య చోప్రా అడిగిన ప్రశ్న ఆమె ఆలోచనలను పూర్తిగా మార్చేసింది. ఆ ఒక్క మాట దివ్యా దత్తాను డేరింగ్ డెసిషన్ తీసుకునేలా చేసింది. దాంతోనే ఇంకా షూటింగ్ మొదలవని సినిమాల అడ్వాన్స్‌లను తిరిగి ఇవ్వడం ద్వారా ఆమె తన కెరీర్‌ను కొత్త దిశలో మలచుకున్నారు. ఇది రిస్క్‌తో కూడుకున్న నిర్ణయమే అయినప్పటికీ, అదే ఆమెను నాణ్యమైన పాత్రల వైపు తీసుకెళ్లింది. ఆ తరువాత ఆమె ఎంచుకున్న సినిమాలను దివ్య కెరీర్ ను పూర్తిగా రీడిఫైన్ చేయడంతో ఆదిత్య చోప్రా సలహా వల్లే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానని ఆమె చెప్పుకొచ్చారు. కమర్షియల్ సక్సెస్‌ల కంటే కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చిన ఆమె, పలు గొప్ప సినిమాల్లో నటించి తన టాలెంట్‌ను ప్రూవ్ చేసుకున్నారు. ముఖ్యంగా ఇరాదా సినిమాకు ఆమెకు లభించిన నేషనల్ అవార్డు, ఆమె తీసుకున్న నిర్ణయం ఎంత సరైనదో నిరూపించింది. దివ్యా దత్తా ప్రయాణం కేవలం ఒక నటిగా ఎదగడం మాత్రమే కాదు, తనను తాను అర్థం చేసుకుని తీసుకున్న నిర్ణయాల ఫలితం కూడా.

# జర్నలిస్టులు తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపు

## - వైద్యారోగ్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్






**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని పాత్రికేయులంతా తమ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు గత ఐదు రోజులుగా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని, బుధవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాత్రికేయులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు గురించి తెలుసుకున్నారు. తాను కూడా స్వయంగా బిపి, షుగర్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. పాత్రికేయులకు రిపోర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పని ఒత్తిడిలో పడి జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని విస్మరించడం సరికాదని అన్నారు. తమతోపాటు, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మధ్యవయసు వచ్చిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి వైద్య పరిక్షల కారణంగా శరీరంలో దాగిఉన్న అనారోగ్య లక్షణాలను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా తమ శరీర ఆరోగ్యంపై ఒక అవగాహన కూడా ఏర్పడుతుందని అన్నారు. ఈ శిబిరాన్ని జర్నలిస్టులంతా ఉపయోగించుకొని, తమతోపాటు, కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు చేయించాలని కలెక్టర్ కోరారు. సమాచార శాఖ ఎడి పి.గోవిందరాజులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతోబాటు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జర్నలిస్టులతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా మార్చి 28 నుంచి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 141 మంది జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో కలిపి 362 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, సుమారు 120 మందికి పరీక్షలు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రతీ ఒక్కరూ జర్నలిస్టు హెల్త్‌కార్డును పొందాలని సూచించారు. అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. తిరుమల మెడికవర్ ఎండి డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ, నిత్యం పనిఒత్తిడితో సతమతం అయ్యే జర్నలిస్టులు, తమ ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని సూచించారు. పాత్రికేయులకు ఎల్లప్పుడూ తమవంతు సహకారాన్ని అందిస్తామని, మరిన్ని అడ్వాన్స్‌డ్ వైద్య పరీక్షలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు బూరాడ శ్రీనివాసరావు, పిఎస్.ఎస్.వి.ప్రసాదరావు మాట్లాడుతూ, జర్నలిస్టులతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు, సమాచార పౌర సంబంధాల శాఖకు, తిరుమల మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.జీవనరాణి, ఎన్‌టిఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ సాయిరాం, తిరుమల మెడికవర్ సెంటర్ హెడ్




పవన్‌కుమార్, ఐసియు ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ.జగదీష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీకిరణ్, డివిజన్ పిఆర్‌ఓ ఎస్.జానకమ్మ, పిఆర్‌ఓ మజ్జివాసుదేవరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు టి.రాధాకృష్ణ, బళ్లమూడి నాగేంద్రప్రసాద్, వై.శ్రీరాములనాయుడు, మజ్జి శివకుమార్, కె.రమేష్‌నాయుడు, బిజిఆర్ పాత్రో, పలువురు పాత్రికేయులు, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.


# జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన విజయనగరం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం ఎన్ సి ఎస్ రోడ్డులో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరామ్ నినాదాలతో విజయనగరం మారు మ్రోగింది. 41 రోజులపాటు ప్రతిరోజు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రామభక్తుడిగా, వాయుపుత్రుడిగా, అంజనీ తనయునిగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే పంచముఖ ఆంజనేయ స్వామి సన్నిధి భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఆ రామ నామ స్మరణలో తరించింది .హనుమాన్ చాలీసా హనుమంతుని బలాన్ని, బుద్ధిని, రాముని పట్ల భక్తిని కీర్తిస్తుంది. నిత్య పారాయణ వల్ల మానసిక ప్రశాంతత, దైవిక రక్షణ, భయాల నుండి విముక్తి, శని దోష నివారణ కలుగుతాయని, ప్రతికూల శక్తులు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. ఏది చదివితే గ్రహ పీడలతో సతమతమయ్యేవారు ఉపశమనం పొందుతారో, అనారోగ్యంతో బాధపడే వారికి స్వస్థత చేకూరుతుందో, దుష్ట శక్తుల కోరల నుంచి విముక్తి కలిగిస్తుందో అదే హనుమాన్ చాలీసా! అటువంటి హనుమాన్ చాలీసా నిర్విఘ్నంగా 41 రోజులపాటు పారాయణం పూర్తి చేసుకుంది. రాముని కీర్తి ఎంత కాలం ప్రశంసించబడుతుందో అంతకాలం చిరంజీవిగా ఉండమని ఆంజనేయ స్వామిని ఆ రాముడే దీవించాడు. జయ హనుమాన జ్ఞాన గుణసాగర' అంటూ మొదలయ్యే హనుమాన్ చాలీసా పఠించే వారికి జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కొగల మనో నిబ్బరం వస్తుంది. హనుమాన్ చాలీసా చదివే వారికి సానుకూల దృక్పథం లభిస్తుంది. హనుమాన్ చాలీసా చదివితే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. రోగాలు నశించి పోతాయి, పీడలు హరించిపోతాయి. సంకటాలు తొలగిపోయి, సకల కార్య సిద్ధి కలుగుతుంది. బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది. దుఃఖాలన్నీ దూరమవుతాయి. గ్రహ పీడల వలన కానీ, దుష్ట శక్తుల వలన కానీ కలిగే శోకాలను నివారించే అద్భుతమైన శక్తి కలది హనుమాన్ చాలీసా! గ్రహచార రీత్యా ఏలినాటి శని, అర్ధాష్టమ శని ఉన్న వాళ్లకు శని బాధల నుంచి ఉపశమనం ఉంటుంది. తీవ్ర రోగాలతో, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి సంజీవని లాగా పనిచేసి ఆయువు, ఆరోగ్యం కలిగి తీరుతాయని శాస్త్ర వచనం. పూర్వజన్మ కృత పాప ఫలితంగా దారిద్ర్యం అనుభవించే వారు హనుమాన్ చాలీసా నిత్య పారాయణతో అష్టైశ్వర్యాలను పొందుతారు. ఇలా ఒకటేమిటి భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠిస్తే మనం ఏది కోరుకుంటే అది ఆ ఆంజనేయ స్వామి తప్పకుండా అనుగ్రహిస్తారనేది పురాణ వచనం. అటువంటి హనుమాన్ చాలీసా పారాయణం 41 రోజులు పాటు విజయవంతంగా కొనసాగేందుకు శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం భక్తులకు అవకాశం కల్పించింది. పారాయణం పూర్తయిన నేపథ్యంలో వేలాది మంది భక్తులు. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ భారీ ర్యాలీలో పాల్గొన్నారు.

# చర్ల సరిహద్దుల్లో అక్రమ పశువుల రవాణా కలకలం

## - వెయ్యికి పైగా మూగజీవాల తరలింపుకు స్కెచ్

**చర్ల, (రాజధాని వార్తలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిసర ప్రాంతాల్లో అక్రమ పశువుల రవాణాదారులు బరితెగిస్తున్నారు. పోలీసుల కళ్లు గప్పి కొత్త దారుల్లో పశువులను తరలించేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ప్రచారంతో అప్రమత్తమైన అక్రమ రవాణాదారులు, తమ స్థావరాలను మార్చుతూ సరిహద్దు ప్రాంతాలకు పశువులను చేరుస్తున్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. చర్ల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతాలు మరియు సరిహద్దు గ్రామాల్లో సుమారు 1,000కి పైగా పశువులను అక్రమంగా నిల్వ ఉంచారు. వీటిని ఈరోజు రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు లేదా రాష్ట్ర సరిహద్దులు దాటించేందుకు ముఠాలు ఏర్పాట్లు చేసుకున్నాయి. గతంలో అధికారులు తనిఖీలు చేసే మార్గాలను వదిలి, ఇప్పుడు ఎవరికీ అనుమానం రాని కొత్త దారులను వీరు ఎంచుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ భారీ అక్రమ రవాణాపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి:చర్ల సరిహద్దు ప్రాంతాల్లో తక్షణమే మెరుపు దాడులు నిర్వహించాలి.అక్రమంగా నిల్వ ఉంచిన వెయ్యికి పైగా పశువులను స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలించాలి. ఈ దందా వెనుక ఉన్న సూత్రధారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తనిఖీలు ముమ్మరం చేసి, రాత్రి వేళల్లో సరిహద్దు పాయింట్ల వద్ద నిఘా పెంచాలని బాధ్యతాయుత పౌరులు కోరుతున్నారు.

# వైభవంగా శ్రీ ఉప్పాలమ్మ తల్లి తీర్థోత్సవం

## - గరగ నృత్యాలతో జాతర మహోత్సవం





**కరప, (రాజధాని వార్తలు):** కరప గ్రామ దేవతగా భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ ఉప్పాలమ్మ తల్లి తీర్థోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించగా, గ్రామ పరిసర ప్రాంతాల ముత్తయిదువులు, భక్తులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకు న్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్శన క్యూ లైన్లలో భక్తులు శ్రద్ధాభక్తులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాతర కార్యక్రమాలు అట్టహాసంగా సాగాయి. జాతరలో పేపకాయలపాలెం శ్రీదేవి గరగ నాట్యబృందం ప్రదర్శించిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కొరిపల్లె నుంచి వచ్చిన గారిడి బృందం విన్యాసాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారి



కటాక్షం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితర రాజకీయ నాయకులు, అధికారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# వెంకటగిరి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన తిరుపతి జిల్లా కలెక్టర్





**తిరుపతి, (రాజధాని వార్తలు):** వెంకటగిరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించారు. ఈ సందర్భం గా విద్యార్థుల మధ్య కూర్చొని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ ఆప్యాయంగా వారితో ముచ్చటించారు. విద్యార్థుల ఆంగ్ల భాషా ప్రావీణ్యం, ఆత్మవిశ్వాస స్థాయిని అంచనా వేయడానికి వివిధ ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులతో సాన్నిహిత్యంగా మాట్లాడుతూ, వారి అభిరుచులు, లక్ష్యాలు తెలుసుకొని ఉత్తేజపరిచారు.

ఈ సందర్భంగా ఆరవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి ప్రతిభను గుర్తించి, ప్రత్యేకంగా పెన్నును బహుమ తిగా అందజేసి "శభాష్" అంటూ అభినందించడం అందరి దృష్టిని ఆకర్షించింది. మధ్యాహ్న భోజనం రుచికరంగా, పోషకా హారంతో సమృద్ధిగా ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భోజన తయారీ, పంపిణీ విధానం, పరిశుభ్రత ప్రమాణాలు మరియు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో జిల్లా విద్యాశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ, (రాజధాని వార్తలు):** ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరి సహకారం, సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం కాకినాడ జిల్లా నూతన కలెక్టరుగా ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తమ కార్యాలయ ఛాంబరులో పదవీ బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయన విశాఖపట్టనం నుండి అన్నవరం చేరుకుని శ్రీ రమా సత్యన్నారాయణ స్వామి వారిని దర్శించి, అర్చన, ఆశీర్వాద కార్యక్రమాలలో పాల్గొన్నారు. తదుపరి ఉదయం 9-30 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయాని చేరుకోగా ఆయనకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ డి.తిప్పేనాయక్, జిల్లా అధికారులు, వేదపండితుల పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబరులో ఆయన పదవీ బాధ్యలు చేపడుతూ సంతకం చేసి, పండితుల వేదస్వస్తి, ఆశీర్వచనాలను స్వీకరించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఘన చరిత్ర, ఎన్నో విశిష్టతలు కలిగిన కాకినాడ జిల్లాలో పనిచేయడం తనకు లభించిన అపూర్వ అవకాశమని పేర్కొంటూ, ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖపట్నంలో కలెక్టర్ గాను, జివిఎంసి కమీషనర్ గాను పనిచేసిన అనుభవంతో కాకినాడ జిల్లాలో గ్రామీణ, పట్టన ప్రాంతాల సమగ్ర అబివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అందరికీ అందించేందుకు, అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను ముందుకు నడిపిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణంగా పేదరిక నిర్మూలన, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధన ప్రాధాన్యతలుగా పని చేస్తామని, ముందు పనిచేసిన కలెక్టర్లు చేపట్టిన వినూత్న కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

కాకినాడ వ్యవసాయ ప్రధాన జిల్లా అయినందున, రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఉత్పాదనలు, ఆదాయం పొందేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా భౌగోళిక విశిష్టతలను గరిష్ట స్థాయిలో సద్వినియోగంలోకి తేవడం ద్వారా జిల్లా ఆర్థిక ప్రగతికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిసి రమేష్ బాబు, ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, ఎన్.శ్రీధర్, సిపిఓ పి.త్రినాథ్, డ్వామా పిడి పి.వెంకట లక్ష్మి, సమాచారశాఖ డిడి పి.తిమ్మప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఠాపురంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

## - అమరావతి ఆమోదం... అందరికీ ఆనందం : పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వి ఎస్ఎన్ వర్మ



**కాకినాడ, (రాజధాని వార్తలు):** అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా స్థిరీకరిస్తూ లోక్ సభ ఆమోదం తెలపడం పట్ల పిఠాపురం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పిఠాపురం టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సం దర్భంగా వర్మ మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు 12 ఏళ్ల కఠిన శ్రమ, విజన్ వల్లే ఈరోజు అమరావతి సాకారమవుతోందన్నారు. ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే ఒక్క వ్యక్తి మాటపై నమ్మకంతో 35 వేల ఎకరాల భూమిని త్యాగం చేసిన అమరావతి రైతులను ఆయన అభినందించారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 'మూడు రాజధానుల' పేరుతో రాష్ట్రాన్ని ముక్కలు చేసిందని, పారిశ్రామికవేత్తలు భయపడి పారిపోయేలా చేసిందని విమర్శించారు. అమరావతిలో ఇప్పటికే అనేక ప్రముఖ విద్యా సంస్థలు, ఆర్బీఐ వంటి ప్రతిష్టాత్మక కార్యాలయాలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఇది ప్రపంచం గర్వించదగ్గ నగరంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రానికి ధన్యవాదాలు అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ తీర్మానం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరపున వర్మ ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోము సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల అప్పారావు, కోరుప్రోలు శ్రీను, అల్లవరపు నగేష్, పిల్లి చిన్న, పొన్నాడ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు







**కాకినాడ, (రాజధాని వార్తలు):** బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వైడీ. రామారావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు ఇతర శాఖల అధికారులు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసారు.

# వృధాగా పోతున్న త్రాగు నీరు



**అనపర్తి, (రాజధాని వార్తలు):** ఉష్ణోగ్రతలు ఎక్కువవుతున్న తరుణంలో ప్రజలకు త్రాగునీరు ఎంతో అవసరం. ప్రజలకు త్రాగునీరు అందించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. కానీ అనపర్తి రైల్వే గేటు సమీపంలోని షారోన్‌పురం కాలనీలో అధికారులు నిర్లక్ష్యం కారణంగా త్రాగునీరు వృధాగా పోతుంది. అనేక ప్రాం తాల్లో త్రాగునీటికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ఇక్కడ త్రాగునీటిని వృధా చేయడంపై అధికారులపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి ఆనుకుని ఉన్న సిమెంట్ రోడ్డులో ఇటీవల తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టినప్పటికీ, పనులు సక్రమంగా చేయకపోవడంతో పైపుల నుంచి నీరు లీక్ అవుతూ తాగునీరు వృథాగా పోతుంది. ఈ లీకేజీ కారణంగా రోడ్డంతా మంచినీటితో నిండిపోయింది. ఆ మార్గం గుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, బాటసారులు జారిపడే ప్రమాదానికి గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక పంచాయితీ నీరు వృథా అవుతు న్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది. వెంటనే లీకేజీని సరిచేసి, రోడ్డును మరమ్మత్తు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడు వస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం : మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య



**ఎటపాక, (రాజధాని వార్తలు):** ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యమని ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని గన్నవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో పుష్పవతి, తదితరులు పాల్గొన్నారు.

# లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** ఆలమూరు లైన్ ఇన్స్పెక్టర్ వాసంశెట్టి సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మండపేట ఏడీఈ శ్రీధర్, ఏఈ దుర్గా ప్రసాద్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఆయన పదవీ విరమణ సందర్భం గా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయనను ఘనంగా సత్క రించారు. సత్యనారాయణ దంపతులను పూలమాలలతో సత్క రించి దుశ్సాలువా కప్పారు. రామచంద్రాపురం డీఈ రత్నాల రావు తన పదవీ విరమణ సభ ముగిసిన అనంతరం స్వయంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సత్యనారాయణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్‌లు, లైన్ మెన్‌లు, షిఫ్ట్ ఆపరేటర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.




# 29వ వార్డు ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 29వ వార్డు శ్రీరంగాపురం ఏరియాలో ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొని అర్హులకు ఫించన్లు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాలకు ప్రతి నెల 1వ తేదీన ఉదయం 6 గంటల నుండి సచివాలయం సిబ్బందితో పేద,వికలాంగ,వితంతు ఫించన్లు ఇచ్చి కూటమి ప్రభుత్వం వారికి ఆర్థికంగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పేద కుటుంబాలు బంగారు కుటుంబాలుగా నామకరణం చెందాయని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తెలియజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న అర్హులందరికీ కూడా ఫించన్లు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలియజేశారు. పొద్దు పొడవక ముందే సచివాలయం సిబ్బంది కుటుంబ సభ్యులలాగా అర్హులందరికీ ఈ ఫించన్లు పంపిణీ చేయడం చాలా ఆహ్లాదకరమైన విషయమని తెలియజేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# చండీ హోమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేద పండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకట రమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోప, శివ తది తరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సామాజిక సేవ అభినందనీయం : ఎమ్మార్వో శ్రావణ్ కుమార్

**కావలి, (రాజధాని వార్తలు):** కావలి తహశీల్దార్ కార్యాలయ ఆవర ణలో మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహశీల్దార్ శ్రావణ్ కుమార్ బుధవారం ప్రారంభిం చారు. ప్రారంభోత్సవం సందర్భంగా కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తహశీల్దార్ స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ ఆవరణలో తహశీల్దార్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, అగ్రికల్చర్ ఆఫీస్ వంటి పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. నిత్యం వందలాది మంది ఇక్కడికి వస్తుంటారు కాబట్టి, ఎండాకాలంలో ఈ చలివేంద్రం వారికి ఎంతో ఉపయోగపడుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం సేవ చేసిన మాజీ సైనికులు, పదవీ విరమణ పొందిన తర్వాత కూడా తమ సొంత నిధులతో ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన కొనియా డారు.

ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల కావలి అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజారావు, సెక్రటరీ బాలాజీ, ట్రెజరర్ వెంకట రామయ్య, ఇతర సభ్యులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





**ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో రాజధాని అమరావతికి చట్టబద్ధత రావడంతో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన కూటమి నాయకులు కార్యకర్తలు.**

# ఉపాధి హామీ పనులు వేగవంతం : ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు పెద్దాపురం మండల పరిధిలో ఉపాధి హామీ పనులు మరింత వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఎపివి సుధీర్, జెఇ సతీష్ కుమార్లకో కలసి మాట్లాడుతూ వేసవి నెలల్లో శ్రామికులందరికి ఆర్థిక భరోసా కల్పినే ధ్యేయంగా ఉపాధి పనులు నిర్వహించడం జరుగుందని, మండల పరిధిలో రోజుకు 4,280 పనిదినాలు కల్పించడంతో పాటు నెలకు 1.26 పనిదినాలు కల్పించే విధంగా లక్ష్యాలను ఉపాధి సిబ్బందికి నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. ఉపాధి సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించరాదని, అలాగే క్షేత్ర స్థాయిలో ఉదయం పనిప్రదేశంలో పనుల నిర్వహణ పర్యవేక్షిం చాలని ఎంపిడ్, ఉపాధి సిబ్బందికి సూచించారు.

# కొత్తపట్నం టీడీపీ నేతలతో ఎమ్మెల్యే దామచర్ల భేటీ

## - ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



**ఒంగోలు, (రాజధాని వార్తలు):** ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాల యంనందు కొత్తపట్నం మండలంలోని అన్ని గ్రామా లకు చెందిన టీడీపీ నాయకులతో ఒంగోలు శాసన సభ్యులు దామ చర్ల జనార్దన్‌రావు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ కొత్తపట్నం మం డలంలో గల గ్రామాలలోని ప్రధాన సమస్యలను శాసన సభ్యులు దృష్టికి తీసుకురావడం జరిగిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలోకి తీసుకోని వెళ్ళాలన్నా రు. పల్లె పండగ -1, పల్లె పండగ-2 లలో గ్రామాలలో 40 కోట్లకు పైగా జరిగిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్, తారురోడ్లుతోబాటు ఇతర అభివృద్ధి పనుల గురించి వివరించారు. కొత్తపట్నం మండ లానికి రోడ్డు, కోస్టల్ రోడ్డు మంజూరు చేపించి త్వరలో పనులు చేపట్టడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. ఫిషింగ్ హార్బర్ పనులు కూడా త్వరలో మొదలు పెట్టడం జరుగుత్తున్నదన్ని జనార్దన్ అన్నారు.ఆశించిన మేరకు కొత్తపట్నం మండలంలో అభివృద్ధి పనులు చేపడుతున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు అందరూ కూడా కష్టపడి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగా పనిచేసి కూటమి ప్రభుత్వం గెలుపొందే విదంగా పనిచేయాలనీ జనార్దన్ సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతా రామయ్య, కొత్తపట్నం మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీని వాసులరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు రామచంద్ర గౌడ్, చేపల జాల రావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan